

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 77 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 16, ఫిబ్రవరి 2026 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# వరంగల్ సీపీ.. వండర్ఫుల్!

సిద్ధాంతపరమైన విలువలకు తావిస్తున్నారు

ముందస్తు ప్రజారక్షణలో మునిగి తేలుతున్నారు

క్రైమ్ రేటును తగ్గించే విషయంలో బాధ్యత వహిస్తున్నారు

మతవిద్వేషాలపై ప్రత్యేక నగర్ వేస్తున్నారు

రాజకీయ ఒత్తిళ్ళను అన్నీ తానై భరిస్తున్నారు

అధిక సంఖ్యలో పోలీస్ స్టేషన్లను సందర్శిస్తున్నారు

శాంతి భద్రతల రక్షణలో తిరుగులేని అధికారిగా పేరు తెచ్చుకుంటున్నారు

హఠాత్తుగా మధ్య రాత్రి వేళ ప్రధాన స్థలాల్లో దర్శనమిస్తున్నారు

ట్రాఫిక్ అధికారులతో అద్భుతమైన ఫలితాలను రాబడుతున్నారు

ఆకతాయిలా ఆగడాలకు కళ్లెం వేస్తున్నారు

సైబర్ క్రైమ్స్ ప్రత్యేక ఘనత సీపిదే

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాలను తట్టుకోవడం అధికారులకు సాధ్యమయ్యే పని కాదని డాక్టర్ బరిగెల శివ విశ్లేషించారు.వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ కమిషనర్ హోదాలో తన శక్తివంతమైన జ్ఞానవంతమైన పరిజ్ఞానంతో మాత్రమే వరంగల్ ప్రజలకు కావాల్సినంత రక్షణను కావాల్సినంత భద్రతను కల్పిస్తున్నారని ప్రజలు అభినందిస్తున్నారన్నారు. తుఫానులు సంభవిస్తున్న ప్రతిసారి ప్రజారక్షణలో తానై ముందుంటున్న తీరు ప్రత్యేకమైన అభినందనీయమన్నారు.పోలీస్ అధికారులను సమన్వయ పరచడంలో తన మాస్టర్ మైండ్ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతుందని అభినందించారు.గతంలో రహదారులు పిక్కటిల్లేల మధ్య రాత్రి వరకు రోడ్లపై యువత మద్యం షాపుల వద్ద కిక్కిరిసిన జనం ప్రజాసేవలకు విపరీతమైన ఆటంకాలను కల్పించిన సందర్భాలు ఉన్నప్పటికీని ప్రస్తుతం వాటిని అధిగమించడంలో సీపి తన ప్రత్యేకతను చాటుతుండడం ప్రజారక్షణకు కావలసినంత సేవలను అందించడమేనన్నారు.మద్యం వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతుండడం

- మిగతా 2లో..

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## దేశ ప్రయోజనం కోసమే సాంకేతిక వేదికలు

చర్చ వేదికలతో సమగ్ర అభివృద్ధి

నేటి నుండే రాజనీతి శాస్త్ర జాతీయ సెమినార్

రాజకీయ మనుగుడపై సుదీర్ఘ సంభాషణలు జరగబోతున్నాయి

ప్రజా ఆకర్షణ పథకాలు ఎలా కొనసాగుతున్నాయి

భారతదేశంలో సంక్షేమ పథకాలు అమలు ఏ విధంగా అమలు అవుతున్నాయి

తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పేదలకే దక్కాలి

సాంకేతిక వ్యక్తులతో సమాలోచనలకు రంగం సిద్ధం

ప్రతి పేదవాడి బ్రతుకు అభివృద్ధి పరచబడాలి

సెమినార్ డైరెక్టర్ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం



3

## 'నేనే రాజు నేనే మంత్రి' అని ఎందుకు అన్నానంటే..!: రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

తన వ్యాఖ్యలను వక్రీకరించారన్న ముఖ్యమంత్రి

గెలుపు, ఓటములకు బాధ్యత తీసుకుంటాననే అలా చెప్పానని వెల్లడి

తానెప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదన్న రేవంత్ రెడ్డి



2

## తెలంగాణలో జనసేన గెలుపు..

పార్టీ ప్రారంభ రోజులను గుర్తు చేసుకున్న పవన్ కల్యాణ్

పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డపై తొలి అడుగు పడిందన్న పవన్ కల్యాణ్

తొలి నాళ్లను గుర్తు చేసుకుంటే భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న ఉండేదని వ్యాఖ్య

చిన్న విత్తు నుంచే నేల పొరను చీల్చుకుంటే మొలక వేస్తుందన్న జనసేనాని


3

## హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

సింగపూర్-హైదరాబాద్ విమానంలో బాంబు పెట్టినట్లు మెయిల్

విమానం ల్యాండ్ అవగానే తనిఖీలు చేపట్టిన సిబ్బంది

బాంబు లభ్యం కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు




3



## అగ్రి వర్సిటీలో ప్రశ్నపత్రాల లీక్‌లో కీలక పరిణామాలు

సీఐడీ దర్యాప్తుతో కదులుతున్న డొంక

జిరాక్స్ తీసే టైమ్‌లో ఫోటోలు తీసి

వాట్సప్‌లో షేర్ చేసి

అనూహ్య మార్కులతో బయటపడ్డ బండారం

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# అగ్రి వర్సిటీలో ప్రశ్నపత్రాల లీక్‌లో కీలక పరిణామాలు

**సీఐడీ దర్యాప్తుతో కదులుతున్న డొంక**
**జిరాక్స్ తీసే టైమ్‌లో ఫోటోలు తీసి**
**వాట్సప్‌లో షేర్ చేసి**
**అనూహ్య మార్కులతో బయటపడ్డ బండారం**




**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైన వ్యవసాయ విశ్వవిద్యాలయ పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారం రోజురోజుకీ మరింత కీలక మలుపులు తీసుకుంటోంది. 2025--26 విద్యాసంవత్సరానికి చెందిన మూడో సంవత్సరం మొదటి భాగం పరీక్షల ప్రశ్నపత్రాలు ముందుగానే కొందరు విద్యార్థుల చేతికి చేరినట్లు బయటపడటంతో విశ్వవిద్యాలయ వర్గాలు, విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది. అంతర్గత విచారణతో పాటు సీఐడీ ప్రాథమిక దర్యాప్తులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి.

### ప్రశ్నపత్రాలు ఫోటో తీసే టైమ్‌లో ఫోన్‌లో ఫొటోలు

వరంగల్ వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ కార్తిక్ ఈ లీకేజీలో కీలక పాత్ర పోషించినట్లు అధికారులు గుర్తించారు. పరీక్షల కోసం ప్రశ్నపత్రాలకు ప్రతులు తీసే సమయంలోనే తన మొబైల్ ఫోన్‌తో ఫొటోలు తీసి బయటకు పంపినట్లు విచారణలో తేలింది. ఈ పని చేయాలని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలకు చెందిన పూర్వ సేవా విద్యార్థి శ్రీకాంత్ ఒత్తిడి చేసినట్లు సమాచారం. కార్తిక్ బ్యాంక్ ఖాతాలను పరిశీలించగా పెద్ద మొత్తంలో డబ్బు లావాదేవీలు జరిగినట్లు బయటపడటంతో అనుమానాలు మరింత బలపడ్డాయి.

### సిరిసిల్లలోనూ లీక్ వ్యవహారం

సిరిసిల్ల బీజేఆర్ వ్యవసాయ కళాశాలలోనూ ఇలాంటి ఘటన వెలుగులోకి వచ్చింది. మూడో సంవత్సరం మొదటి భాగం మధ్యంతర పరీక్షల ప్రశ్నపత్రాలను అజయ్ అనే సిబ్బంది లీక్ చేసినట్లు తేలింది. అతని మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పరిశీలించగా పాత ప్రశ్నపత్రాల ఫొటోలు కూడా ఉన్నట్లు తెలిసింది. దీంతో కొన్నేళ్లుగా ఈ వ్యవహారం కొనసాగుతోందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అనూహ్య మార్కులతో బయటపడిన మాయ

ఒక కఠినమైన సబ్జెక్టులో సేవా విద్యార్థులు అసాధారణంగా అధిక మార్కులు సాధించడంతో యూనివర్సిటీ అధికారులు అప్రమత్తమయ్యారు. ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, డీన్ ఝాన్సీరాణి డిసెంబర్ 24న జగిత్యాల వ్యవసాయ కళాశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నవంబర్ 17న జరిగిన పరీక్షకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా రమేశ్ అనే విద్యార్థి ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించింది. దీంతో ప్రత్యేక విచారణ బృందం ఏర్పాటు చేసి జనవరి 5న అతడిని ప్రశ్నించగా అసలు కథ బయటపడింది.

### వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రాలు పంపిణీ...?

విచారణలో రమేశ్‌కు సేవా విద్యార్థి శ్రీనివాస్ వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రాలు పంపినట్లు తేలింది. శ్రీనివాస్‌ను ప్రశ్నించగా దుర్గారావు నుంచి అందినట్లు చెప్పాడు. దుర్గారావు వాంగ్మూలం ప్రకారం మరో విద్యార్థిని నుంచి వాట్సాప్‌లో ప్రశ్నపత్రాలు అందినట్లు వెల్లడించాడు. ఆ విద్యార్థిని అంగీకారం ప్రకారం అశ్వారావుపేట కళాశాలలోని పలువురు విద్యార్థుల నుంచి రూ. 1.40 లక్షలు వసూలు చేసి, అందులో రూ. 80 వేలను వరంగల్ కళాశాల విద్యార్థినికి బదిలీ చేసినట్లు తెలిసింది. ఆ విద్యార్థిని ద్వారా కార్తిక్‌కు డబ్బు చేరినట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

### రాష్ట్రవ్యాప్తంగా లీక్ నెట్‌వర్క్?

వరంగల్ నుంచి ప్రారంభమైన ఈ లీక్ వ్యవహారం జగిత్యాల, పాలెం, ఆదిలాబాద్, రాజేంద్రనగర్, సిరిసిల్ల, అశ్వారావుపేట కళాశాలల సేవా విద్యార్థులకు చేరినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఈ కేసులో ఇంకా మరికొందరి పాత్ర వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని, త్వరలోనే అరెస్టులు కూడా జరిగే అవకాశమున్నట్లు సమాచారం. సీఐడీ దర్యాప్తు వేగవంతమవడంతో ఈ వ్యవహారం మరింత పెద్ద కుంభకోణంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకున్న ఈ లీకేజీ వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## 'నేనే రాజు నేనే మంత్రి' అని ఎందుకు అన్నానంటే..!: రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

'నేనే రాజు నేనే మంత్రి' అంటూ తాను ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్ష నాయకులు విమర్శలు గుప్పించడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఇటీవల విలేకరులతో పిచ్చాపాటిగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'నేనే రాజు నేనే మంత్రి' అని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తదితరులు విమర్శలు గుప్పించారు. దీంతో రేవంత్ రెడ్డి తాజాగా ఆ వ్యాఖ్యలపై స్పష్టతను ఇచ్చారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని ఆయన అన్నారు. గెలుపు, ఓటమి అన్నింటికీ తానే బాధ్యత తీసుకుంటాననే ఉద్దేశంలో చెప్పానని ఆయన వెల్లడించారు. కానీ దానిని మరోలా అర్థం చేసుకున్నారని తెలిపారు. సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, సేవకుడిగానే భావిస్తున్నానని అన్నారు. ప్రజలు తమకు సేవ చేయడానికి ఓటు వేసి గెలిపించారని పేర్కొన్నారు. అందుకే రాజకీయ నాయకులు పాలకులుగా భావించుకోవద్దని, సేవకులుగానే ఉండాలని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిపై విపక్షాలు ప్రజలను నిందిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఆదేశాలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి తండాలో పాఠశాల భవనాలు ఉండాలని అన్నారు. తండాలకు సోలార్ ప్లాంట్ల ద్వారా కరెంట్ విద్యుత్ ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందని అన్నారు.

# వరంగల్ "సీపి" వండర్ఫుల్













మొదటి పేజీ తరువాయి

ప్రజలను రక్షించడంలో భాగమేనన్నారు.ప్రజల వద్దకే పోలీస్ సేవలు అనే ప్రధాన నియమాలను మొట్టమొదట చేసి నిరూపించింది వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నేనని గుర్తు చేశారు.జాఫర్గఢ్ ఎస్సై రామారావు అట్టి కేసుకు ఆయువు పోసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల వద్దకే పోలీస్ సేవలు అనే బలమైన సాంకేతాన్ని పంపించారన్నారు.అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడంలో సీపి ప్రత్యేక లక్ష్యాలను ఎంచుకొని ముందుకు వెళుతుండడం ప్రజాసేవకు బలం చేకూర్చబడుతుందన్నారు. కిందిస్థాయి అధికారులపై పెరుగుతున్న రాజకీయ ఒత్తిళ్ళను అన్నీ తానై భరిస్తున్నారని దానివల్ల ఆదర్శవంతమైన అధికారాన్ని కొనసాగిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నాం న్నారు.పైకి ఎక్కడ కనిపించని పవర్ ను చూపిస్తూ తన సమర్థతను అధికారత్వంలో కనపరుస్తుండడం సీపి మరో ప్రత్యేకతగా భావించాల్సి ఉంటుందన్నారు. మేడారం జాతరలో మెరుపు సేవలు అందించి మచ్చలేని విధులు నిర్వహించిన అధికారిగా ప్రత్యేకతను చాటుకున్నారన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాలో అక్రమ అరెస్టుల పర్వాన్ని క్రమక్రమంగా తగ్గిస్తూ వాస్తవ అవాస్తవాలను పరిగణలోనికి తీసుకొని మాత్రమే పోలీస్ అధికారులు కేసులు కట్టాలనే బలమైన సూక్తిని ప్రజలకు చేరవేయబడే విధంగా తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కువ పోలీస్ స్టేషన్లను సందర్శిస్తూ సబ్ డివిజనల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లకు తగినన్ని సూచనలు చేస్తూ ప్రజాసేవలో ప్రజారక్షణలో శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు అవలంబించాల్సిన విధివిధానాలను ఎప్పటికప్పుడు సూచిస్తున్నారని దానివల్ల ప్రజలకు పోలీస్ పై పోలీస్ వ్యవస్థ పై ప్రత్యేకంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పై నమ్మకం విశ్వాసం దృఢంగా పెరుగుతున్నాయని గర్వించాలన్నారు.ప్రధాన నగరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న సీపి నిఘా విభాగం నివేదికల ఆధారంగా అనుమానాస్పద ప్రాంతాలలో మధ్య రాత్రి వేళ హఠాత్తుగా దర్శనమిస్తూ అధికారులను సమన్వయ పరుస్తూనే ఆకతాయిలను అల్లరి మూకలను గంజాయి బ్యాచ్ లను డ్రగ్స్ ముఠాలను ఎక్కడికి అక్కడ అణిచివేసే ప్రయత్నాలు చేస్తూ కఠినమైన చర్యలను చేపట్టడంలో ఎక్కడ వెనకాడడం లేదన్నారు.గంజాయి బ్యాచ్ లను గాలించి పట్టుకోవడంలో పోలీసు వ్యవస్థ దూకుడు పెంచారన్నారు.డ్రగ్స్ ముఖాల భరతం పట్టడంలో పోలీస్ అధికారులు బాధ్యతగా వ్యవహరిస్తున్నారన్నారు.ట్రాఫిక్ అధికారులతో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అద్భుతమైన ఫలితాలను రాబడుతూ ప్రజల ప్రాణాలను కాపాడడంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కితాబిచ్చారు.వరంగల్ అంటేనే రాజకీయాల పుట్టగా పేరుగాంచిన సందర్భంలో వరంగల్ సీపి పక్కా ప్రణాళికతో పక్కా ప్లాన్లతో ముందుకు సాగుతూ ఉండడం అద్భుతంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మారిన జనగామ రెవెన్యూ అక్రమ కేసును చేదించి రాష్ట్రానికి రెవెన్యూ లో జరుగుతున్న లోసుగులను గుర్తుకు చేశారన్నారు.చిట్ ఫండ్స్ కంపెనీల ఆగడాలపై ప్రత్యేక నజర్వేసిన సీపి కష్టమర్లకు అన్యాయం జరుగుతున్న సందర్భంగా చిట్ ఫండ్స్ యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరిస్తుండడం ప్రత్యేకతను చాటుకుంటుందన్నారు.వరంగల్లో దినదినానికి ముదిరిపోతున్న రాజకీయాలకు దీటుగా సేవలందించడం ఒకరకంగా చెప్పాలంటే ఎలాంటి అధికారికైనా కత్తి మీద సామలాంటిదేనని అలాంటిది వరంగల్ సీపి సునాయసమైన పద్ధతిలో పరిపాలన కొనసాగిస్తూ విధి నిర్వహణలో అలసట లేని అధికారిగా పేరు తెచ్చుకుంటున్నారన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కక్ష సాధింపుల కేసులపై ప్రత్యేకంగా పరిశీలిస్తున్న సీపి సామాన్య ప్రజలకు అన్యాయం జరగకూడదనే సందేశాన్ని అన్నిచోట్ల బలంగా చేరువయ్యేలా చేస్తూ పేద ప్రజల ఆపాద్బాంధవుడిలా గుర్తింపు పొందారన్నారు.కదం తొక్కుతున్న క్రైమ్ సమావేశాలతో పోలీస్ సిబ్బందికి కావలసినన్ని నూతనమైన సూచనలు అందిస్తూ లెక్కలేనన్ని పత్రిక సమావేశాలతో అధికారిక పరిపాలన అంశాలను ప్రజలకు చేరవేయడంలో ఎక్కడ వెనుకడం లేదన్నారు.నేరగాళ్ల పాలిట రియల్ హీరోయిజం ప్రదర్శిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ లేని విధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూకబ్జాదారుల లిస్టు సిద్ధపరిచి వాళ్ళ భరతం పట్టేందుకు టాస్క్ ఫోర్స్ డిసిఆర్బి శాఖలతో ప్రత్యేక చర్యలు చేపట్టే విధంగా అధికారిక హోదాను ఆదర్శవంతంగా నడిపిస్తున్నారని అన్నారు.గ్రూపు రాజకీయాలకు తావివ్వని అధికారిగా తన ఏంటో ఇప్పటికే సంపూర్తిగా నిరూపించుకున్నా రన్నారు.పరిపాలన విషయాలన్నీ బేశరత్తుగా పత్రిక ముఖంగా వెల్లడించడంలో వెనకాడని అధికారిగా ప్రత్యేక ముద్ర వేసుకున్నారన్నారు.ఇసుక దందా, మొరం దందా,పిడిఎస్ రైస్ దందాల వెనుక బడా రాజకీయ నేతల హస్తం ఉన్నట్లు ప్రజల నుండి వస్తున్న వినతులను ప్రత్యేకంగా పరిశీలించే క్రమంలో భాగంగా సాంకేతిక పరమైన అధికారులతో నజర్ వేయించినట్లు విశ్వాసనీయ సమాచారం అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కఠినమైన కేసులను ఛేదించడంలో కాలక్రమేన ఎప్పటికప్పుడు కేసులపై పురోగతిని కనపరుస్తూనే అట్టి కేసులలో ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా ప్రతి సమాచారాన్ని ప్రజల ముందు ఉంచుతున్నారని గర్వపడాలన్నారు.

### జై భీమ్ సంస్థ ప్రత్యేక నిఘా..

బాధ్యతాయుతమైన పాత్రికేయ వృత్తి ధర్మాన్ని పాటిస్తున్న జై భీమ్ సంస్థల అధినేతగా ప్రజల నుండి ఉత్పన్నమయ్యే పలు అనుమానాలను పలు ప్రశ్నలను పలు అభియోగాలను నివృత్తి పరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావిస్తున్నామన్నారు. అందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఇంతటి డైనమిక్ అధికారిగా ఉంటున్నప్పుడు కొన్ని సందర్భాలలో తప్పుదోవ పట్టిస్తున్నది ఎవరంటూ ప్రజల మదిలో మెదులుతున్న ప్రశ్నగా మిగిలిపోతుంది అన్నారు. గత పోలీస్ కమిషనర్ల ఒక్కొక్కరి చరిత్రపై కీలక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్న సందర్భాల్లో పోలీస్ కమిషనర్ సీపి స్థాయి అధికారి డైనమిక్ గా కఠినంగా ఉన్నప్పటికిని వ్యవస్థలో కొన్నిచోట్ల ఎందుకు తప్పుదోవ కనపడుతుందని ప్రజల్లో మెదులుతున్న ప్రశ్నగా మిగిలిపోతుందన్నారు. ప్రజారక్షణ కోసం నిజాయితీగా నిర్ణయాలు తీసుకునే పోలీస్ కమిషనర్లకు అడ్డుదారిలా రాజకీయ నాయకులు ఎందుకు ప్రభావం చూపిస్తున్నారని ఎందుకు రాజకీయ ఒత్తిళ్లకు పాల్పడుతున్నారని ప్రజల్లో మెదులుతున్న ప్రధాన ప్రశ్నగా మిగిలిపోతుంది అన్నారు. సీపి స్తాయి అధికారులకు చేర వేయబడే రోజువారి సమాచారంలో ఎంతవరకు నిజం ఉంటుందన్నది ప్రజలు తెల్చుకోలేకపోతున్నారన్నారు. మధ్యస్థ అధికారులు రాజకీయ ఒత్తిళ్లు అంతర్గత లాబీలు పలువిధాల ప్రలోభాల దృష్ట్యా ఎవరి పాత్ర ఎంతో ఎవరు తప్పుతో పట్టిస్తున్నారో కారణాలు ఎక్కడ బహిర్గతం కావడంలేదని ప్రజల తరపున గుర్తు చేస్తున్నారు.ఫీల్డ్ ఇన్ఫర్మేషన్ సిపికి చేరే సమాచారాన్ని మధ్యస్తులు వక్రీకరించే ప్రయత్నాలు ఎందుకు చేస్తున్నారని చాలా సందర్భాల్లో కేసుల విచారణలు సరియైన ఆధారాలతో బయటపడుతున్న సందర్భాల్లో అధికారులపై చర్యలు ఎక్కడా అని అడిగారు.రాజకీయ అండదండలతో పోస్టింగులు బదిలీలు జరుగుతున్నప్పుడు కీలక కేసులపై ఒత్తిళ్లు ఎంతవరకు ప్రభావం చూపించబడుతున్నాయో సాధారణ ప్రజలకు అర్థం కావడం లేదన్నారు.ఇన్నర్ సర్కిల్ ప్రభావంతో కొంతమంది పోలీస్ అధికారులే నిర్ణయాలను ప్రభావితం చేస్తున్నారా అనే అనుమానపు కోణంలో ప్రజలు ఉంటున్నారని తెలిపారు.గ్రౌండ్ రిపోర్టింగ్ లోపంతో ఫీల్డ్ లెవెల్ నిజాలు సీపి స్థాయి వరకు ఎందుకు చేరడం లేదంటూ ప్రజల్లో మెదులుతున్న బలమైన ప్రశ్నగా మిగిలిపోతుంది అన్నారు.గత కమిషనర్ల ఒక్కొక్కరి చరిత్ర అంటే ఏమిటంటే అనుకునే సందర్భంలోనే ప్రతి కమిషనర్ చట్టపరంగా కఠినంగా వ్యవహరించి వ్యవస్థను శుభ్రం చేయడానికి పూర్తిగా శక్తి యుక్తుల్ని ఉపయోగించి పోలీస్ శాఖ విలువలను కాపాడడంలో పెద్దపీట వేసారన్నది 100 శాతం వాస్తవం అన్నారు.కొంతమంది పోలీస్ ఉన్నతాధికారుల కాలంలో భూదందాలు సెటిల్మెంట్లు అక్రమ ఆస్తుల ఆరోపణలు అధికారులపై బలమైన ప్రభావాలు చూపించాయని గుర్తు చేస్తూ కొన్ని కాలాల్లో ఏసీబీ ట్రాపులు,విచారణలు వివాదాలను గుర్తు చేస్తున్నప్పటికీ వ్యవస్థ లోపాలు బయటపడుతున్న సందర్భాల్లో ప్రజల విశ్వాసాన్ని కాపాడడం కోసం రేప్పపాటులో అధికారులు పోలీస్ శాఖను కాపాడుతున్నారని గుర్తు చేశారు.పోలీస్ శాఖలో ఇంతటి భయానక మైన వివరాలు ప్రజలకు భయాందోళనలు కలిగిస్తున్నప్పటికీ ప్రస్తుత వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ కేవలం తన బాధ్యతయుతమైన విధులతో ప్రజల్లో ఉన్న ప్రతి అనుమానాన్ని నివృత్తి పరిచే విధంగా సమాధానాలను చేరవేస్తూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజారక్షణకు ప్రజా విలువలకు పెద్దపీట వేస్తున్న మహోన్నత ఉన్నత పోలీసు అధికారిగా ప్రత్యేకతను చాటుకుంటున్నారని అభినందించారు.ఏ పోలీస్ అధికారైనా వరంగల్ ప్రాంతంలో విధులు నిర్వహించడం ప్రత్యేకంగా గుర్తుండిపోయే అనుభూతిని అనుభవాన్ని పొందుకోగలరన్నది మాత్రం వాస్తవమని అలాంటి సందర్భంలోనే నిజాయితీ కలిగిన అధికారులు బాధ్యత కలిగిన అధికారులు మరింత ఒత్తిడిని ఎదుర్కొనే క్రమంలో అంతకుమించి బాధ్యతను పాటిస్తారన్నది కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడం కోసమేనని అలాంటి అధికారుల సేవలు వరంగల్ ప్రజలకు ఎల్లవేళలా దక్కాలని ఆశిద్దాం అన్నారు.సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత,ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్,జనగాం డిసిపి రాజమహేంద్ర నాయక్,క్రైమ్ డిసిపి ప్రభాకర్ ,నిఘా విభాగం అడ్మిన్ జితేందర్ రెడ్డి,పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణను కాపాడడం కోసం అహర్నిశలు తీవ్రంగా శ్రమిస్తున్నారని కితావిచ్చారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem



# దేశ ప్రయోజనం కోసమే సాంకేతిక వేదికలు

**చర్చ వేదికలతో సమగ్ర అభివృద్ధి**
**నేటి నుండే రాజనీతి శాస్త్ర జాతీయ సెమినార్**
**రాజకీయ మనుగుడపై సుదీర్ఘ సంభాషణలు జరగబోతున్నాయి**
**ప్రజా ఆకర్షణ పథకాలు ఎలా కొనసాగుతున్నాయి**
**భారతదేశంలో సంక్షేమ పథకాలు అమలు ఏ విధంగా అమలు అవుతున్నాయి**
**తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పేదలకే దక్కాలి**
**సాంకేతిక వ్యక్తలతో సమాలోచనలకు రంగం సిద్ధం**
**ప్రతి పేదవాడి బ్రతుకు అభివృద్ధి పరచబడాలి**
**సెమినార్ డైరెక్టర్ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం స్వాతంత్ర్యం సమానంగా అందించబడాలని ముఖ్య ఉద్దేశంతో ప్రజా ఆకర్షణ రాజకీయాలు భారతదేశంలో విముక్తి అనంతర కాలం (పాపులిస్ట్ పాలిటిక్స్ ఇన్ ఎవరేషన్ ఆన్ ఇండియా) అనే అంశంపై దేశ ప్రజలకు జరుగుతున్న ఆర్థికపరమైన నష్టాలను వెలుగులోనికి తీసుకువచ్చే విధంగా కాకతీయ విశ్వవిద్యాలయంలోని రాజనీతి శాస్త్రం విభాగం నిర్వహిస్తున్న జాతీయ సెమినార్ కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెమినార్ హాల్లో అంగరంగ వైభవంగా ప్రారంభం కాబోతుంది. ఈ సెమినార్ నిర్వహణ ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో దేశ రాజకీయాల్లో కాస్తయినా ప్రభావాన్ని చూపించే విధంగా సాంకేతిక పరమైన అంశాలను పరిగణలోనికి తీసుకొని ఆకర్షవంతమైన పరిజ్ఞానం కలిగిన వ్యక్తలతో సెమినార్ నిర్వహిస్తున్నామని సెమినార్ డైరెక్టర్ కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి రామచంద్రం తెలిపారు. ఇప్పటివరకు సెమినార్ కు సంబంధించి 140 ఫుల్ పేపర్స్ అందించబడినయని నాలుగు వాల్యూం జనరల్ పబ్లికేషన్స్ జరిగాయని తెలిపారు. కేరళ ఒడిస్సా, బీహార్, ఉత్తర ప్రదేశ్, కర్ణాటక, పలు రాష్ట్రాల నుండి సెమినార్కు అధిక సంఖ్యలో పేపర్ ప్రజెంటేషన్ చేసుకునే పరిశోధకులు పాల్గొనే ఆస్కారం ఉందని తెలిపారు. సెమినార్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆచార్య కోదండరాం, కే శ్రీనివాస్, కంచె ఐలయ్య మొదలగు ప్రఖ్యాతగాంచిన వ్యక్తులు ఆరంభించబోతున్నారని తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ప్రతాప్ రెడ్డి ,సహా అతిథిగా ఆచార్య వి రామచంద్రం, పాల్గొనమంటున్నట్లుగా తెలిపారు, సెమినార్ డైరెక్టర్గా తనే బాధ్యత వహిస్తూ కో- డైరెక్టర్ గా రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకట్ పాల్గొననున్నట్లు తెలిపారు. దేశంలో ప్రజా ఆకర్షణ పథకాలు లిబరేషన్ కాలం 1990 తర్వాత ఏ విధంగా అమలు పరచబడుతున్నాయో ప్రధానంగా తెలియజేసే ఉద్దేశమే సెమినార్ నిర్వహణ అని తెలిపారు. ఆర్థికపరమైన అంశాలను ప్రస్తావన లోనికి తీసుకొని దేశవ్యాప్తంగా ఏ ఏ పథకాలు ప్రజలకు లబ్ధి చేకూర్చబడుతున్నాయో ఏ పథకాలు ప్రజా ఆకర్షణ కొరకు తీసుకువస్తున్నారో ఏ పథకాలు రాజకీయ లబ్ధి కోసం ప్రవేశపెడుతున్నారో వాటన్నిటినీ పరిగణలోనికి తీసుకొని తీసుకొని 8 టెక్నికల్ సేషన్స్ ఏర్పాటు చేస్తూ ఒక్కొక్క స్టేషన్లో 15 నుండి 20 పత్రాలకు సంబంధించిన వివరాలను తెలియపరిచే విధంగా సెమినార్ నిర్వహణ కొనసాగుతుందన్నారు. బహిరంగ సమావేశానికి, బహిరంగంగా వ్యక్తులతో ప్రశ్నలు సమాధానాలు అందించబడే విధంగా ప్రత్యేక సమయం ఏర్పాటు చేయబడింది అన్నారు. మూడు నెలల కాలం పాటుగా సెమినార్ నిర్వహణ కోసం అన్ని కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడంలో విభాగానికి చెందిన అధ్యాపకులు పరిశోధకులు ఎంతో కృషి చేశారని వారందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. అందులో ప్రధానంగా డాక్టర్, గడ్డం కృష్ణయ్య, డాక్టర్ వి, సత్యనారాయణ, డాక్టర్ వి నాగరాజు, పరిశోధకులు కే. ప్రశాంత్, ఏ. శంకర్, కే ప్రసాద్, రుబీనా, డాక్టర్ కవిత, ఇతర పరిశోధకులు విభాగానికి చెందిన విద్యార్థులు పనుల విషయాల్లో తోడ్పాటును అందించారని తెలిపారు. నేడు జరగబోయే సెమినార్ కార్యక్రమం అనంతరం సాయంత్రం 6:30 నుండి 8:30 వరకు సాంస్కృతిక కార్యక్రమాలు కాకతీయ విశ్వవిద్యాలయ ప్రధాన గ్రౌండ్స్ లో నిర్వహించబడతాయని తెలియజేశారు. ఇట్టి జాతీయ సెమినార్కు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ తో పాటు నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే సభ్యులకు అన్ని రకాల వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయడమే కాకుండా ఎలాంటి లోటు పాట్లు లేకుండా అన్ని విధాల సౌకర్యాలను అందించబోతున్నామని తెలిపారు.



# నల్గొండ గద్దర్ నర్సిరెడ్డికి ఘన స్వాగతం











**శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక అతిథిగా విచ్చేశారు**
**హన్మకొండలో దేవరకొండ శ్రవణ్ స్వగృహంలో ఘనంగా సన్మానించారు**
**ప్రత్యేక అతిథిగా విచ్చేసి కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు**
**ఎస్వీఎస్ కళాశాల ఎంబీఏ విభాగం అధ్యాపకులు గద్దర్ ఆహ్వానంలో పాల్గొన్నారు**
**డాక్టర్ దేవరకొండ పవన్ కుమార్ తన సతీమణి స్వాతి, కుమారుడు( షైన్) ఆశీర్వదించిన నల్గొండ గద్దర్**
**కుటుంబ సభ్యులు బంధువులు పలువురు నల్గొండ గద్దర్ కు అభినందనలు తెలిపారు**

**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

సామాజిక బాధ్యత మనందరి హక్కులా భావించాలని ప్రముఖ గేయ రచయిత నల్గొండ గద్దర్ తెలిపినట్లు తన స్నేహితుడు శ్యాంసుందర్ అన్నారు. శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా హనుమకొండ కాలోజీ కళాక్షేత్రంలో నిర్వహించబడే కార్యక్రమంలో ప్రత్యేక గేయ రచయితగా విచ్చేసిన నల్గొండ గద్దర్ కు హన్మకొండలోని శ్యాంసుందర్ సతీమణి దేవరకొండ ప్రతిమ కుటుంబ సభ్యులైన డాక్టర్ దేవరకొండ పవన్ కుమార్ తన సతీమణి స్వాతి కుమారుడు షైన్, దేవరకొండ శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు వాళ్ల స్వగృహానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఎస్వీఎస్ కళాశాలకు చెందిన ఎంబీఏ విభాగం హెచ్ఓడితో పాటు అధ్యాపకులు, ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ శ్రవణ్ నల్గొండ గద్దర్ను ఆహ్వానించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవరకొండ శ్రవణ్ కుమార్ కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించిన నల్గొండ గద్దర్ అతని స్నేహితుడు శ్యాంసుందర్ కుటుంబ సభ్యుల యోగక్షేమాలను తెలుసుకొని తన స్నేహితుడు శ్యాంసుందర్ కుటుంబీకులైనందున ఎల్లవేళలా కుటుంబానికి తగిన తోడ్పాటును అందించడమే కాకుండా కావాల్సిన సహాయ సహకారాలు అందించగలరని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రత్యేకంగా కుటుంబ సభ్యులతో చర్చించిన సందర్భంలో సమాజంలో యువత అవలంబిస్తున్న విధానపరమైన అంశాలపై యువత పాటించాల్సిన తత్వాలను శ్రవణ్ కుమార్ తోపాటు తన స్నేహితులకు తెలియజేశారు. తను నల్గొండ గద్దర్ గా ఎదగడానికి ఎంతలా శ్రమించానో యువతకు తెలియజేయడంతో చేరి వచ్చిన వాళ్లంతా గర్వపడ్డారు. యువత పట్టుదలతో ఎదగాలని సూచిస్తూ సమాజ భాగుకొరకు యువత మాత్రమే ముందుకు నడవాలని ఈ ప్రధాన అంశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తిగా చేరవేయబడే విధంగా యువకులు బాధ్యత తీసుకోవాలని తెలిపినట్లు దేవరకొండ శ్రవణ్ కుమార్ వివరించాడు. నల్గొండ గద్దరన్న జీవితం తన బావ శ్యాంసుందర్ ఆలోచనలు మాకు ఎంతో ముఖ్యమని వాటిని తూచా తప్పకుండా పాటిస్తూ జీవితంలో అభివృద్ధి చెందుతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో జనసేన గెలుపు...

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

జనసేన పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డపై తొలి అడుగు పడిందని ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ రెండు వార్డులను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. నల్గొండ జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ 14 వార్డులో ఆరూరి విజయలక్ష్మి, మంచిర్యాల కార్పొరేషన్లో అగ్గు సాగర్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ ఈ ఫలితాలపై స్పందించారు. ప్రారంభంలో పార్టీ ఏ విధంగా ఉందో ఆయన గుర్తు చేసుకున్నారు. పార్టీ తొలినాళ్లను గుర్తు చేసుకుంటే దారంతా గతుకులు, భవిష్యత్తు ఏమిటనే ప్రశ్న ఉండేదని అన్నారు. చిన్నపాటి ఆసరా కూడా లేదని, అయినప్పటికీ ఏదో కొద్దిగా ఆశ ఉండేదని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను విశ్వసించిన వీరమహిళలు ఝాన్సీలక్ష్మీబాయి స్ఫూర్తిని నింపుకుని ఉద్యమ స్ఫూర్తితో జనసైనికులు ఎలాంటి ఒడిదుడుకులనైనా తట్టుకునేందుకు సన్నద్ధమయ్యారని అన్నారు. తెలంగాణలో 332 చోట్ల పోటీ చేశామని, ఒక కౌన్సిలర్, ఒక కార్పొరేటర్ స్థానం తమకు దక్కాయని అన్నారు. మహా వృక్షమైనా చిన్న విత్తు నుంచే నేల పొరను చీల్చుకుంటూ మొలక వేస్తుందని అన్నారు. విశ్వవిజేత కూడా తల్లి కడుపులో అణువంతే ఉంటాడని అన్నారు. కోటి రతనాల తెలంగాణలో జనసేన విజయ ప్రయాణం లేలేత అడుగులతో మొదలైందని, ఇప్పుడు తాము సాధించిన విజయాలు భవిష్యత్తు ప్రస్థానానికి బలమైన స్ఫూర్తిని ఇస్తాయని అన్నారు.

# మున్సిపల్ కార్యాలయ పరిసరాల్లో నిషేధాజ్ఞలు




**వరంగల్ కమిషనరేట్ జై భీమ్ న్యూస్:-**

మున్సిపల్ చైర్ పర్సన్ల ఎంపిక నేపథ్యంలో జనగామ, స్టే.ఘ, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపల్ కార్యాలయ వద్ద భద్రత ఏర్పాటు చేసినట్లు జూ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. మున్సిపల్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ 163 ప్రకారం నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు ప్రకటించారు. రేపు ఉదయం 6 గంటల నుంచి ఎల్లుండి ఉదయం 6 గంటల వరకు ఇవి అమలులో ఉంటాయని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడటం నేరమని హెచ్చరించారు.

# వేయి స్తంభాల గుడిలో సీపీ ప్రత్యేక పూజలు




**హన్మకొండ జై భీమ్ న్యూస్:-**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మహాశివరాత్రి పురస్కరించుకుని హనుమకొండలోని వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకున్న ఆయన, రుద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీపీ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం పలికారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. పవిత్ర శివరాత్రి నాడు స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.


# హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు

**సింగపూర్-హైదరాబాద్ విమానంలో బాంబు పెట్టినట్లు మెయిల్**
**విమానం ల్యాండ్ అవగానే తనిఖీలు చేపట్టిన సిబ్బంది**
**బాంబు లభ్యం కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. ఈ మేరకు మెయిల్ ద్వారా బెదిరింపు అందింది. ఆదివారం ఉదయం సింగపూర్-హైదరాబాద్ విమానంలో బాంబు పెట్టినట్లు మెయిల్ రావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. శంషాబాద్ విమానాశ్రయంలో విమానం ల్యాండ్ కాగానే ప్రయాణికులను కిందకు దింపి, తనిఖీలు చేపట్టగా, బాంబు లభ్యం కాలేదు. దీంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది, ఎవరు పంపించారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు ఈ రెండు నెలల వ్యవధిలో శంషాబాద్ విమానాశ్రయానికి 23 నకిలీ బాంబు బెదిరింపు కాల్స్ వచ్చినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. కొన్ని ఫోన్ కాల్స్ విదేశాల నుంచి వచ్చినట్లు కూడా గుర్తించారు.





# 'వరల్డ్ ఆఫ్ నాగబంధం' వీడియో పంచుకున్న మహేశ్ బాబు

సూపర్ స్టార్ మహేశ్ బాబు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఓ ఆసక్తికరమైన కొత్త సినిమా టీజర్‌పై ప్రశంసలు కురిపించారు. 'నాగబంధం' పేరుతో వస్తున్న ఈ సినిమా టీజర్‌ను తన అధికారిక ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని ఆయన కొనియాడారు. "'ది వరల్డ్ ఆఫ్ నాగబంధం' అద్భుతంగా, ఆకర్షణీయంగా కనిపిస్తోంది. త్వరలో దీన్ని చూసేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అంటూ మహేశ్ బాబు తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్, జగపతిబాబు ప్రధాన పాత్రల్లో నటిస్తుండగా, అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, నిక్ స్టూడియోస్ ఇండియా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. విడుదలైన టీజర్‌ను బట్టి ఇది భారతీయ పురాణాలు, చరిత్ర నేపథ్యంతో కూడిన భారీ యాక్షన్ ఎపిక్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. సంభాషణలు లేకుండా కేవలం విజువల్స్‌తోనే కథను చెప్పే ప్రయత్నం ఆకట్టుకుంటోంది. భారీ యుద్ధ సన్నివేశాలు, రహస్యమైన పాత్రలతో టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. ముఖ్యంగా నటుడు విరాట్ కర్ణ విభిన్న రూపాల్లో ఇంటెన్స్‌గా కనిపించారు. మహాశివరాత్రి రోజున ఈ మైథలాజికల్ యాక్షన్ టీజర్‌ను విడుదల చేయడం, దానికి మహేశ్ బాబు ప్రశంసలు తోడవడంతో సోషల్ మీడియాలో మంచి బజ్ ఏర్పడింది. ఈ చిత్రం 2026 వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# రేవంత్ రెడ్డిని కలిసి తన పెళ్లికి ఆహ్వానించిన విజయ్ దేవరకొండ

**ఈ నెల 26న విజయ్ దేవరకొండ, రష్మిక వివాహం**
**ఉదయ్ పూర్ లోని ప్యాలస్ లో పెళ్లి వేడుక**
**రేవంత్ రెడ్డికి పెళ్లి పత్రిక అందించిన విజయ్ దేవరకొండ**



టాలీవుడ్ ప్రేమ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లిపీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. ఈ నెల 26న రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో వీరి వివాహం అత్యంత వైభవంగా జరగబోతోంది. ఉదయ్ పూర్ లోని ప్యాలస్ లో ఇరువురి కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వివాహం జరగనుంది. చాలా కాలంగా ప్రేమలో ఉన్న వీరు... చివరకు కుటుంబ పెద్దల అంగీకారంతో పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. ఉదయ్ పూర్ లో వివాహానంతరం ప్రముఖుల కోసం హైదరాబాద్ లో రిసెప్షన్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పెళ్లికి సమయం దగ్గర పడుతుండటంతో... విజయ్ దేవరకొండ పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నాడు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజయ్ కలిశాడు. హైదరాబాద్ లోని రేవంత్ నివాసానికి వెళ్లి స్వయంగా పెళ్లి పత్రికను అందించాడు. తన పెళ్లికి రావాలని ఆహ్వానించాడు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండకు ముఖ్యమంత్రి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.





# బాలీవుడ్ నటి హిమాన్షీకి బెదిరింపులు

బాలీవుడ్ ప్రముఖులకు గ్యాంగ్ స్టర్ల నుంచి వరుసగా బెదిరింపులు రావడం ఇండస్ట్రీలో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సల్మాన్ ఖాన్ కు ఎప్పటి నుంచో బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా నటి, గాయకురాలు హిమాన్షీ ఖురానాకు బెదిరింపులు వచ్చాయి. రూ.10 కోట్లు ఇవ్వాలంటూ దుండగుడు ఆమెను డిమాండ్ చేశాడు. ఈమెయిల్ ద్వారా వచ్చిన వాయిస్ నోట్‌లో అడిగినది ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు.

జీషన్ అక్తర్ పేరుతో వచ్చిన ఈ మెయిల్‌పై హిమాన్షీ పంజాబ్ లోని మొహాలీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. పంజాబీ మూవీ 'సద్దా హక్'తో నటిగా మంచి గుర్తింపు పొందిన హిమాన్షీ, 'జోడీ బిగ్డే పార్టీ', 'నా.. నా.. నా' వంటి అల్బమ్స్‌తో అలరించారు. హిందీ 'బిగ్‌బాస్' సీజన్ 13లో సందడి చేసిన ఆమెకు ఇప్పుడు ఈ బెదిరింపులు రావడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ఇటీవల బాలీవుడ్ డైరెక్టర్ రోహిత్ శెట్టి, హీరో రణ్‌వీర్ సింగ్‌లకు కూడా బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్ పేరుతో వచ్చిన వాట్సప్ వాయిస్ నోట్‌లో డిమాండ్లు అంగీకరించకపోతే సిబ్బందిని హత్య చేస్తానని బెదిరించారు. ఈ వరుస బెదిరింపులు ఇండస్ట్రీలో భయాందోళనలు కలిగిస్తున్నాయి.